# నవభూమి

## జిల్లా అనుబంధం

17 సెప్టెంబర్,2024 మంగళవారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in




### జిల్లా కలెక్టర్,ఎస్పీలు కల్లుకుంట

# గ్రామాన్ని సందర్శించాలి



**కోసిగి. సెప్టెంబర్16 (నవభూమి)** కలియుగంలో కూడా దళిత గోవిందమ్మ పై జరిగిన అమానుష సంఘటనను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు ఇద్దరు గ్రామాన్ని సందర్శించి బాధితురాలు దళిత గోవిందమ్మ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు దురుగప్ప మాదిగ, మంత్రాలయం తాలూకా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ నాగరాజు, కోసిగి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సామెల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నరసిములు తదితరులు డిమాండ్ చేశారు.సోమవారం నాడు వారు పెద్దకడబూర్ మండలం కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి జరిగిన సంఘటన పై వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో దళిత గోవిందమ్మ పై జరిగిన అమానుష సంఘటన సభ్యసమాజం తలదించుకునేదిలా ఉందని , ఈ సంఘటన ను ప్రతి ఒక్క మానవాతవాది ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..ఆమె తనసొంత పనిపైన గ్రామానికి వస్తే ఆమెను ఇంటి దగ్గర నుంచి అంత దారుణంగా ఈడ్చుకుంటూ వెళ్లి కరెంటు స్తంభానికి కట్టివేసి విచక్షణ రహితంగా కొట్టి నానా దుర్భాషలాడుతూ ఆమెను చిత్రహింసలు పెట్టడం సిగ్గు చేటన్నారు. సకాలంలో పోలీసులు కల్లుకుంట గ్రామానికి చేరుకొని వారు దళిత గోవిందమ్మను రక్షించడం హర్శించదగ్గ విషయమన్నారు. ఈ సంఘటన జరగడానికి ముఖ్య కారకులైన ఈడిగ నారాయణ గౌడ్ పైన మరియు ఇతరులపై కూడా విచారించి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే గ్రామంలోకూడా మరింత పోలీసు భద్రతను పెంచాలని , గోవిందమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయము అందించాలని,అలాగే ఐదు ఎకరాల పొలము, ఇంటిస్థలము నిత్యవసర సరుకులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉరుకుంద మాదిగ చిన్న మారేన్న అంజి తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లిలో ఘనంగా మిలాదున్నబీ వేడుకలు

◆ మహమ్మద్ ప్రవక్త గుర్తుగా జెండా ఆవిష్కరించిన అల్తాఫ్ బాబా

**కొండపల్లి , సెప్టెంబర్ 16(నవభూమి):** కొండపల్లి లో మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో కొండపల్లి పుర వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. మెయిన్ సెంటర్ లోని జామియా మసీద్ ఎదురుగా ఉన్న షరాఖానా వద్ద మహమ్మద్ ప్రవక్త ను స్మరిస్తూ ఆయన గుర్తుగా జెండాను ఆవిష్కరించారు అల్తాఫ్ బాబా. అనంతరం సర్వ మానవాళి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముజావర్ల వీధిలోని గాలిబ్ షహీద్ ఆస్థానలో మరియు హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానాలో మహమ్మద్ ప్రవక్త చిహ్నాన్ని సందర్శనార్థం ఏర్పాటు చేశారు. ప్రవక్త జన్మదినం నాడు ఆయన చిహ్నాన్ని సందర్శించడం ద్వారా శుభాలు కలుగుతాయని ముస్లిం సోదరుల నమ్మకం.ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ మానవాళి శాంతి కొరకు అల్లాహ్ పంపిన దూతగా మహమ్మద్ ప్రవక్త ఈ భూ ప్రపంచానికి మీదకు వచ్చారని, ఆయన రాకతో భూ ప్రపంచంలోని మానవాళితో పాటు జీవరాసుల కొరకు సూచించిన శాంతి మార్గాలు నేటికీ ఆదర్శమని అన్నారు.మీలాదున్నబి సందర్భంగా కొండపల్లిలోని హజ్రత్ సయ్యద్ షాబుఖారి నిత్య అన్నదాన లంగర్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.









### వరద బాధితులకు

# అన్నదాన కార్యక్రమం

◆ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



**జగ్గయ్యపేట , సెప్టెంబర్ 16(నవభూమి):** జగ్గయ్యపేట: మండలంలోని రెడ్యా నాయక్ తండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన గ్రామంలోని విపరీతమైన నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములోని సోమవారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు పాలేరు పొంగిపొర్లి బూదవాడ గ్రామంతో పాటు రెడ్యా నాయక్ తండ గ్రామంలో అనేక ఇల్లు నేలమట్టం కావటం, ఇండ్ల గోడలు పడిపోయాయని, ఇంట్లోని గల సామాన్లు, గ్యాస్ బండలు, బట్టలు, కుట్టు మిషన్లు, బియ్యం, ధాన్యం వరద ఉధృతికి కొట్టుకొని పోయాయి అన్నారు. పంట భూములు సైతం కొట్టుకొని పోయి తీవ్ర నష్టం వాటిలిందని, పంటలు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిలిందని తక్షణమే ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలన్నారు. వరదల వలన ఇబ్బందులు పడిన వారిని ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వరదల వలన పాలేరు నుండి రానున్న కాలంలో మరింత నష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాలకు శాశ్వత పరిష్కారంగా ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించి భవిష్యత్తులో వరదల నుండి ఈ గ్రామాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వివి రాంప్రసాద్, కోటా రవికుమార్, దంతాల నరేంద్ర, భూశమ్మ, బాలు, షేక్ మీరా సాహెబ్, సిఐటియు నాయకులు ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# మా జీతాలు మాకు ఇప్పించండి సార్?



# నేషనల్ హైవే రోడ్డు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు

**తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు**





**ఎటపాక నవభూమి న్యూస్** ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో సెల్ టవర్ వెనకాల ఉన్న కాలనీ కీ మట్టి కాలువ రోడ్డుకు తూములు ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్ల సమస్య ను సీనియర్ ఇంజనీర్ వేణు వారి సిబ్బందికి తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధు .సమస్యని తెలపగానే స్పందించి తూములు ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్ల కాలనీ ప్రజల సమస్యలు తీర్చినందుకు నేషనల్ హైవే రోడ్డు సిబ్బందికి లక్ష్మీపురం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్దుల సీతారామయ్య,బుద్దుల భద్రయ్య, కట్టా నాగేశ్వరరావు, కాదులూరి రాము, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బాధిత కుటుంబానికి రూ. 15000 వేలు ఆర్థిక సహాయం అందజేసిన వైయస్సార్సీపి**

**కూనవరం నవభూమి న్యూస్ :-** కూనవరం మండలంలో ఇటీవల మర్రిగూడెం గ్రామానికి చెందిన ఆవుల వెంకటరామరావు విద్యుత్ ఘాతానికి మృతి చెందిన సంఘటన విధితమే. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వైయస్సార్ సిపి నాయకులు డిమాండ్ చేశారు. మానవతా దృక్పథం తో స్పందించి ఆ కుటుంబానికి రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకోవటానికి సహృదయంతో స్పందించి ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి కూనవరం మండల పార్టీ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియదాసు, దీకొండ గంగాధర్, కొమ్మని మోహన్ రావు, చిలకం హరినాద్ బాబు, కొమ్మని సునీత, మాజీ సర్పంచ్. చిచ్చడి మంజుల, పరిటాల పద్మావత, కట్టెబోయిన వెంకటేశ్వరరావు,దాసరి నాగరాజు, బాగి నవీన్, నా స్కూరి వెంకటాద్రి, అపక వెంకట రామారావు, కంటే ప్రతాప్, కొమ్మాని వీర్రాజు, బత్తుల వెంకటేశు, సంగుల సురేష్, చిలకం లక్ష్మణరావు,మున్నాప్, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



# మా జీతాలు మాకు ఇప్పించండి సార్?

- ఆసుపత్రి హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగుల బాధలు
- ఏఎమ్‌హెచ్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు








**కూనవరం నవభూమి న్యూస్ :-** గత సంవత్సరం 29-06-2023 నుండి ఇప్పటీ వరకు విడతాల వారిగా ఏరియా ఆసుపత్రిలలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో జాయినింగ్ అయ్యిన జనరల్ డ్యూటీ అటెండర్స్, ఓ.టి అటెండర్స్, పోస్ట్ మార్టం అటెండర్ లకి 15 నెలలు గడుస్తున్నా ఇంత వరకు జీతాలు రాలేదు. అసలు వస్తాయో లేదో కూడా తెలియని అయోమయ స్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు.మాకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది మాకు జీతాల వస్తాయని ఎంతో ఆశతో కుటుంబ సభ్యులకు చెప్పి ఉద్యోగంలో చేరితే 15 నెలలు గడుస్తున్నా ఇంత వరకు జీతాలు రాలేదు. మేము పని చేస్తున్న జీతాలు ఎందుకు రావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 31 మంది జాయినింగ్ అయితే జీతాలు రావడం లేదు. ఇంట్లో పుట గడవని పరిస్థితి రావడంతో ఒక ఐదు గురు ఉద్యోగులు కూడా మానేశారు. అలాగే మొన్న పాడేరు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ లో ఒక మహిళా ఉద్యోగి జీతాలు లేక, ఇంట్లో అప్పుల వారి భాధలు భరించలేక ఆత్మ హత్య చేసుకున్న సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే.మిగిలిన వారి పరిస్థితి కూడా అలాగే ఉంది. ఎప్పుడు జీతాలు వస్తాయి అనేది కూడా తెలియదు. కానీ డ్యూటీ లు మాత్రం చెపిస్తున్నారు. డి. సి. హెచ్. ఎస్ వారిని అడిగితే ఇది రాష్ట్ర స్థాయి సమస్య అని చెప్తున్నారు. రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులకు ఈ విషయం తెలిసినా వారు కూడా సరైన సమాధానం ఇవ్వక పోవడం ఎంతో భాధని కలిస్తుందని చిరు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. వచ్చే చిన్న పాటి జీతం కూడా రాకపోతే ఇంట్లో పరిస్థితి, పిల్లల చదువుల పరిస్థితి, రోజు డ్యూటీ కి రావాలి, ఇంటి అద్దెలు కట్టాలి అంటే తలకు మించి భారం అవుతుందీ అని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చి ఉద్యోగం చేస్తున్నాము ఏలా బ్రతకాలి, ఇంట్లో వాళ్ళకి ఏం చెప్పాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేది:14-09-2024 నా మన రాష్ట్ర హెల్త్ మినిష్టర్ ని కూడా కలిసిన సరైన సమాధానం లేదు. ఇంకా ఎన్ని నెలలు మేము అర్ధ ఆకలితో ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తు కూడా జీతాలు అందుకోలేక పోతున్నాము. మా సమస్యకి పరిష్కారం ఉందా లేదా అనేది కూడా మాకు అర్దం కావడం లేదని భాద నీ వ్యక్తం చేస్తూనారని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పేర్కొన్నారు. దయచేసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వీళ్ళ సమస్య కి పరిష్కారం చూపించి వీళ్ళకి న్యాయం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా కోరుతున్నాము అని అన్నారు.ఎస్. బాపిరాజు, పోస్ట్ మార్టం అసిస్టెంట్ :- ఇన్ని నెలలు జీతాలు లేకుండా పని చేస్తున్నాను కాని ఇంట్లో ఆర్థిక పరిస్థితులు ,సమస్యలు బాగా ఇబ్బంది పడాల్సి వస్తుంది, అప్పులు కూడా చేసాను అవి తీర్చలేక పోతున్నాను.టి అఖిల్, థియేటర్ అసిస్టెంట్ : ఇన్ని నెలలు జీతాలు లేకుండా ఓపికతో పని చేసాను. ఇంకా పని చేయలేక పోతున్నాను. బయట కిరాణా షాపుల్లో,స్నేహితుల దగ్గర అప్పులు చేసాను.అవి ఇప్పటి వరకు కట్టాలేదు. మా జీతాలు త్వరగా ఇప్పించండి.

# సడక్ రహదారికి మరమ్మతులు

**ఇబ్రహీం పట్నం, సెప్టెంబర్ 16(నవభూమి):** ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో మూలపాడు సీనియర్ టిడిపి నేతలు ఎంతో చొరవ చూపడం వలన రైతాంగానికి ఇబ్బందులు తొలగాయి.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణమ్మ వరదల కారణంగా ఇబ్రహీంపట్నం నుంచి కొటికలపూడి వరకు వరకు గల సడక్ రహదారి పూర్తిగా దెబ్బతింది. కొన్నిచోట్ల భారీగా గండ్లు పడి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని రైతులు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన స్పందించి మూలపాడు చెందిన సీనియర్ టిడిపి నేతలు గరికిపాటి శ్రీనివాసరావు, గరికపాటి శివ లకు రహదారికి మరమ్మత్తులు నిర్వహించే దిశగా ప్రయత్నించాలని సూచించారు. అనే ఇద్దరు నేతల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి మరమ్మత్తులు నిర్వహించారు. మరమ్మతులు పూర్తవడంతో సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, గరికపాటి శ్రీనివాసరావు, శాసనసభ్యుని కార్యాలయ ప్రతినిధి ధనేకుల శేషగిరిరావు రహదారిని పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కాకి నాగరాజు, ఎం నాగేశ్వరరావు %ఎ% నర్సింహారావు కోట ఆదాము తదితరులు పాల్గొన్నారు...



## వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి...

### ఇబ్రహీంపట్నం క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు(చంటి)...






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(నవభూమి):** సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు (చంటి) అన్నారు. క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ప్రసాద్ నగర్ ప్రార్థన మందిరం నందు 300 మందికి దుప్పట్లు రగ్గులు టవల్స్ నగదు పంపిణీ చేశారు. అంతకుముందు కొండపల్లి శాంతినగర్ జి కొండూరు మండలం కౌలూరు గ్రామాల్లో 250 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరావు మాట్లాడుతూ అకాల వర్షాలకు కృష్ణమ్మ వరదలకు బుడమేరు వరదలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సకాలంలో స్పందించి ప్రజలను ఆదుకోవడం సంతోషం కలిగించిందన్నారు. దాతలు కూడా ముందుకు వచ్చి బాధితులని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నల్లమోతు సువర్ణ ప్రసాద్, నల్లమోతు ప్రసాదరావు పాల్గొన్నారు...

## వరద బాధితులకు మేమున్నామంటూ తమవంతు సహాయం అందిస్తున్న న్యాయవాదులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(నవభూమి):** బెజవాడ భార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బి.వి. అరుణాదేవి జేడీ లక్ష్మీనారాయణ జైబారత్ నేషనల్ పార్టీ నాయకులు శ్రీమతి అరుణా దేవి ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో సుమారు 250 మంది బాధ్యత కుటుంబాలకు నాణ్యమైన దుప్పట్లను మరియు పండ్లు పలహారాలు అందజేసి తమ వంతు దాతృత్వా న్ని ప్రముఖ సీనియర్ న్యాయవాది అరుణాదేవి చాటుకున్నారు.తన సాటి న్యాయవాది అయిన ప్రముఖ సీనియర్ న్యాయవాది మరియు టిడిపి కౌన్సిలర్ అయిన ధరణికోట విజయలక్ష్మి శ్రీనివాసుల ఆధ్వర్యంలో బాధితు లకు దుప్పట్లో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని దాత అరుణాదేవి తెలిపారు...కొండపల్లి మున్సిపాలిటీ లోని తన వార్డు వరదలు కారణంగా పూర్తిగా దెబ్బ తిన్నావ్ అంటూ తమ సహా న్యాయవాదులను తమ వంతు సాయం చేయవలసిందిగా కోరగా నేనున్నానంటూ జేడీ లక్ష్మీనారాయణ పార్టీకి చెందిన ప్రముఖ న్యాయవాది అరుణాదేవి తన సభ్యులకు కలిసి వరద బాధిత కుటుంబాలకు దుప్పట్లు పండ్లు పలహారాలు అందజేసే కార్యక్రమాన్ని తీసుకున్నా మన్నారు..ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు కౌన్సిలర్ మరియు ప్రముఖ న్యాయవాది ధరనుకోట విజయలక్ష్మి,ధరణికోట శ్రీనివాసరావు,టీడీపీ సీనియర్ నాయకులు ధరణికోట లక్ష్మీ పతి, మరియు బి.వి. అరుణాదేవి,జూనియర్ న్యాయవాదులు రాధిక శ్రీ ధరణ్, మంజూష వీరావలి బృందం తదితరులు పాల్గొన్నారు..



### అన్ని వర్గాలు కులాలు ప్రజలతో కలిసి ప్రయాణం

# అభివృద్ధికి శ్రీకారం:ఎమ్మెల్యే ఆనందరావు






**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం సింగరాయపాలెం గ్రామంలో అమలాపురం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ మరియు కూటమి శెట్టిబలిజ ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ స్థానిక శాసనసభ్యులు ఆతాబత్తుల ఆనందరావు గరాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పెచట్టి విజయలక్ష్మి ఉప్పలగుప్తం మండల శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ గారు చప్పిడి నాగేశ్వరరావు గుత్తుల బాబ్జి దొంగ శ్రీను గుబ్బల శ్రీను.బొంతు రామ మోహన్ రావు వాసంశెట్టి నాగరాజు గుత్తుల రమణ పాటి సూరిబాబు రాయుడు త్రిమూర్తులు. మట్టపర్తి ధనరాజు.మట్టపర్తి ధనంజయ మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు అరిగల నానాజీ ఆకేటి బాబులు గారు సలాది ఏసు మంచి బుజ్జి గొలకోటి తాతాజీ. మంచం బాబి ఆకేటి పెద్ద కడలి శ్రీనివాసరావు గుత్తుల సత్యప్రసాద్ చప్పిడి కిరణ్ దొంగ దుర్గ రావు దొంగ కొండయ్య పేయ్యల తిరుమల రావు. గెడ్ల బాల కుమార్ కన్నేడి రమేష్ అమలాపురం టౌన్ నాయకులు పలివెల శ్రీనివాసరావు మట్టపర్తి సాయిబాబు గుబ్బల రాంబాబు దొంగ రమేష్. ఉప్పలగుప్తం మండలంలో అనారోగ్యంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కిడ్నీ లివర్ పేషెంట్లకు 8 మందికి ఎస్ ఏ ఎఫ్ తరుపున మంత్రి సుభాష్ ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయము చేయడం జరిగినది

### పాముకాటుకు గురైన కార్మికునికి

# ఆర్థిక సాయం చేయాలి

**కొండపల్లి, సెప్టెంబర్16(నవభూమి):** కొండపల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు డ్యూటీ టైంలో పాము కాటుకు గురైన చెదల శ్రీను కు మెరుగైన వైద్యం కోసం మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించాలనీ సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేసారు.కొండపల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు చెదల శ్రీను డ్యూటీలో పాము కాటుకు గురికావడంతో ఆరోగ్యం విషమంగా ఉండటంతో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు ఈనెలా 11వ తారీఖున డ్యూటీ డైవర్ గా ఉన్న చెదల శ్రీను రాత్రి 6.30 సమయం లో 16 వ వార్డు దేవుడు మాన్యం లింగమలు బజార్ లో త్వరగా పని అవ్వలని ఆలోచనతో డ్రైవర్ గా ఉన్న చెదల శ్రీను కూడా చెత్తను ఎత్తేందుకు నీళ్లలోకి చేతులు పెట్టి చెత్త నెత్తుతున్న టైంలో ఒక్కసారిగా ఏదో కుట్టినట్టు అనిపించడంతో బిగ్గరగా అరిచాడని వర్కర్స్ కూడా చెబుతున్నారు. వర్కర్స్ సహజంగా మొండిగా ఉంటారు కాబట్టి అంత గుర్తించలేదని నేడు ప్రాణాపాయ స్థితిలో చెదల శ్రీను ఉన్నాడని అధికారులు మరింత చొరవ చూపి



కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ద్వారా ఆర్థిక చేయూత అందించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నాము. పాము కాటు కు గురైన చెదల శ్రీను ను కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి అప్పారావు, కోశాధికారి టి కృష్ణ, కమిటీ సభ్యులు వి అంకలు, ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండగ నాడు బాధితులకు అండగా నిలిచిన ముస్లిం సోదరులు

## కేతనకొండ వరద బాధితులకు మైనార్టీ యువకుల నిత్యవసర సరుకులు పంపిణీ






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16(నవభూమి):** మండల పరిధిలో కేతన కొండ గ్రామంలో మిలాద్ ఉన్ నబి పండగ రోజు వరద బాధితులకు అండగా నిలిచారు ముస్లిం సోదరులు. చిన్న చిన్న ఉద్యోగాలు, రోజువారి పనులు చేసుకునే యువకులు కలిసి తలో చేయి వేసి కేతనకొండ మరియు దాములూరు వరద ముంపుకు గురైన వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. పంచదార, పామ్ ఆయిల్, ఇడ్లీ రవ్వ, గోధుమపిండి, మిర్చి ప్యాకెట్ మరియు ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పండగ రోజు అనవసర ఆర్భాటాలకు వెళ్లకుండా సాటి మనిషికి సహాయం చేయాలని ఆలోచన చేసిన ముస్లిం యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ కాజా, పటాన్ నాగుల్, అమీర్ భాష, హుజూర్, ఖాదర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలా దేవి మృతికి పలువురు నివాళులు



**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 16(నవభూమి):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కలకొండ వీర వెంకట సత్యనారాయణ (విజయబాబు) మాతృమూర్తి నిర్మలాదేవి పెద్దకర్మ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ , ఎస్ వీ ఎస్ నివృతరావు , రెడ్డిగూడెం మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి లుతో కలిసి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయ్ కుమార్ నివాళులు అర్పించారు.

# జవ్వాజీ యువన్ మొదటి పుట్టినరోజు వేడుకలు

**జగ్గయ్యపేట నవభూమి , సెప్టెంబర్ 16:** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని, గుండబోయినపాలెం గ్రామానికి చెందిన బిల్డర్ జవ్వాజి చెన్నకేశవరావు మరియు పుష్పావతి ల మనుమడి మొదటి జన్మదినం ఆదివారం సందర్భంగా ది. సోమవారం నాడు జగ్గయ్యపేట పట్టణంలోని అన్న క్యాంటిన్ కి రూ. 40,000/- విలువ గల వాటర్ ఫీల్టర్ , అన్నదానానికి రూ. 10,000/-విరాళంగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ , శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు , నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, పద్మనాభుని కుటుంబరావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర రాంప్రసాద్, కొర్రకూటి సైదులు, వడేఘర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ ప్రవక్త మార్గం శాంతి,

# దయా,ప్రేమ మార్గం





**కోసిగి సెప్టెంబర్ 16(నవభూమి)** కోసిగి మరియు మండల పరిధిలోని పలు గ్రామాలల్లో ఉన్న ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను చేశారు. మసీదులలో మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనాన్ని మత పెద్దలు ప్రసంగించారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకుని గత వారం రోజుల నుంచి జామియా,నూరానీ సున్ని , మదీనా , మస్జీద్ ఏ అక్సా , మస్జీద్ ఏ అన్వరుల్హా ఫారుఖీ మసీదులలో ప్రత్యేకంగా ప్రసంగాలతోపాటు ప్రార్ధనలు చేశారు. మసీదులను విద్యుద్దీపాలతో,జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతి కోరిన గొప్ప దైవదూతని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని, శాంతి స్థాపనే లక్ష్యంగా మహమ్మద్ ప్రవక్త బోధనల తో స్ఫూర్తి పోంది , ఆయన అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ , ఎదుటి వారితో గౌరవంతో మెలిగి, ప్రేమానురాగాలతో , మంచి నడవడిక లో నడిచి ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని మత పెద్దలు ప్రసంగించారు. ప్రతి ఒక ముస్లిం సోదరుడు పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదివి ఆచరించాలన్నారు. ముస్లిం





యువకులు , చిన్నారులు మక్కా మదీనా ప్రతిమలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని మక్కా , మదీనా ల ప్రతిమలను ఊరేగించారు. గ్రామంలో పెద్ద జెండాతో గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ, యువకులు ""కరేలా లతో"" బల ప్రదర్శన చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మసీదులలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామ సమీపాన ఉన్న గోకర్ సాబ్ జెండా వద్ద జెండాను ప్రతిష్టించారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అలాగే సాతనూరు గ్రామంలో కమిటీ మరియు జమాత్ ఆధ్వరంలో ఈదే మీలాదున్నది పండగను సభ్యులు మైబు ఖాదర్ బాబు నజీర్ సద్దాం నవాజ్ షబ్బీర్ అక్రమ్ అఫ్జల్ జలాల్ సోహెల్ జమాత్ తదితరులు ఘనంగా నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వరద బాధితులకు అండగా దళితులు

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 16 (నవభూమి):** వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయం చేసేందుకు కర్నూలు జిల్లా నందవరం మండలం హలహర్వి గ్రామ దళితలు ప్రజలు వరద బాధితులకు తమ వంతు బాధ్యతగా ముందుకొచ్చారు. మల్లెల గ్రూప్ అధినేత,సామాజికవేత్త డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు విజయవాడ వరద బాధితుల అండగా బియ్యం, వస్త్రాలు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న, సహృదయాలు గాయాన్ని మానుపుదాం అనే లక్ష్యంతో ముందుకెళుతున్న భాగంలో విజయవాడ వరద బాధితులకు వరద రావడంతో ఎంతోమంది ప్రాణాలు పోయి,బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతూ నిరాశ్రయుల అయినవారికి మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు సేవలు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తుందని మాట్లాడారు. హాలహర్వి గ్రామ దళితులు సేవ చేయడంలో ఎప్పుటికి ముందే ఉంటారని అభినందించారు. జిల్లాలో విజయవాడ వరద బాధితులకు ఇంకా ఎవరైన సహాయం చేయాలనుకుంటే మల్లెల గ్రూప్ ను ఆశ్రయించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్రి దావీదు, స్థానిక సంఘ కాపరి జాన్ మోజేష్, మాజీ సర్పంచ్ దాస్,టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు మణికుమార్,శాంతిరాజు,ప్రభుదాసు,బెల్లం ప్రసాద్,ఆనంద్,రాముడు, రాజు,ప్రకాశం, ఇమ్మానియేలు,జయరాజు, మహిళలు,యువకులు పాల్గొన్నారు



## వైసిపి నాయకులకు బుద్ధి

# మందగించింది

- చెరువులో నీళ్లు లేకుంటే రైతులు పంటలు ఎలా వేశారు?
- చెరువులోని నీళ్ళను పంట పొలాలను చూపిస్తున్న టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 16 (నవభూమి):** వైసిపి నాయకులకు బుద్ధి మందలించి ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని తెదేపా నాయకులు మండిపడ్డారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం మాచాపురం గ్రామం వైయస్సార్ నాయకులకు మతిస్మతం లేదని టిడిపి నాయకులు అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ టిడిపి ఉప అధ్యక్షులు దేవ సహాయం మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు మాభాష మాట్లాడుతూ గ్రామ వైయస్సార్ నాయకులు చెరువులో నీళ్ల లేవు అన్నారు మరి చెరువు దగ్గరికి వస్తే మేము చెరువులో ఉండే నీళ్లను మీకు మేము చూపిస్తామని అన్నారు చెరువులో నీళ్ల లేకుంటే చెరువు ఘరానా 100 ఎకరాల నుంచి 120 ఎకరాలు దాకా వరి నాటలు ఎలా వేస్తారని టిడిపి నాయకులు విమర్శించారు గత ప్రభుత్వంలోనే అంటే మీ ప్రభుత్వంలోనే గత సంవత్సరాలలో వర్షాలు బాగా కురవడంతో నీళ్ల ఎక్కువగా ఆగడం ద్వారా పంట పొలాలు నీటిలో మునిగి పోవడంతో చిలకలదోన గ్రామానికి చెందిన ఒక రైతు కోర్టును ఆశ్రయించడం జరిగింది చిలకలదోన గురురాఘవేంద్ర ప్రాజెక్టు కడగొమ్మను ఎత్తు ఎక్కువగా ఉండటంతో నా పొలం మొత్తం నాశనం అయిపోయిందని అందువలన కడగమ్మను ఒక అడుగు తగ్గించడానికి కోర్టు ఆశ్రయించాడు అప్పుడు కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది అధికారులు ఏఈ, డిఈ, కడగొమ్మను దగ్గరుండి పగలగొట్టడం జరిగింది అప్పుడు మీరు అధికారంలో ఉన్నారు కదా మరి మీరు ఎందుకు ఆ పని నిలబెట్టే లేక పోయినారు 2023 సంవత్సరంలో చేతికి వచ్చిన పంటను చాలామంది రైతులు పంటను కోయడం జరిగింది అప్పుడు మీరు కూడా అధికారంలో ఉన్నారు కదా 2022లో తుంగభద్ర నది జలాశయం నీళ్ల కిందికి వృధాగా పోతుంటే మీరు ఎందుకు చెరువు నింపు లేదు ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు నెలలు కూడా కాలేదు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాసింవలి సహకారంతో ఎల్ ఎల్ సి నీళు వారం రోజులుగా చెరువులోకి నీళ్ల పారించడం జరిగింది చెరువులో నీళ్ల లేనిదే రైతులు పంటలు ఎలా వేస్తారు మీకు చెరువులోకి నీళ్ల కనపడకుంటే మేము మీకు దగ్గర నుంచి నీళ్ల చూపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుభాష్,తేజేశ్వర నాయుడు, రత్నం, భూపతి, చిన్న రాజు,మరియు రైతులు పాల్గొన్నారు.





## మురికి,చెత్తతో కంపు కొడుతున్న

# కావలి మున్సిపాల్టీ

- రాజకీయంనడుపుతున్న నాయకులు
- అశ్రద్ధ వహిస్తున్న అధికారులు
- దుర్వాసనలో నివాసాలు

**కావలి, నెల్లూరు జిల్లా, నవభూమి :** వీధులలో నివాసాలు ఉండే ప్రజలు మురికి కాలువలలో పేరుకు పోయిన చెత్తతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. అభివృద్ధి జరుగుతుంద ని చెప్పుకునే ప్రభుత్వానికి గత కొంత కాలంగా మురికి కాలువలు మురికి, చెత్త, చెదారంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ముక్కులు మూసుకుని ప్రజలు జీవించాల్సిన దుస్థితి నెలకొంది. కాలువల్లోని చెత్త తొలగించే కార్యక్రమం ఎప్పటికప్పుడు చేస్తున్నారు గాని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేయడం లేదు. తీస్తున్న చెత్త కాలువ పక్కనే పడవేసి వెళ్తున్నారు. రెండో రోజుకు ఆ చెత్త మరలా కాలువలోకి పడిపోతుంది. కాలవలో తీసిన చెత్త రోడ్డు మీద వేసి వెళ్తారు. ఆ చెత్త మురికి నీరు ప్రజలు నడవలేని విధంగా జుగుప్సాకరంగా ఉంటుంది. కావలి పట్టణం లోని ప్రధాన వీధుల్లో గల కాలువల్లో కూడా ఈ మురికి, చెత్త పేరుకుపోయి దర్శనం ఇవ్వడం విశేషం.








## గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి మృతి



**కోసిగి. సెప్టెంబర్16 (నవభూమి )** మండల కేంద్రమైన కోసిగి గ్రామం బుల్లోల్లి గేరికి చెందిన బలకుంది కోసిగయ్య (52 ) అనే వ్యక్తి సోమవారం నాడు మద్యాహన్నాం కోసిగు ఐరన్ గల్లు రైల్వేస్టేషన్ల మధ్య కోసిగి రైల్వే గేటు సమీపంలో కిలోమీటర్ 523/40ు42 ల మధ్య ఆదోని నుండి రాయచూరు వైపుకు వెళ్లే గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు బలకుంది కోసిగయ్య చాలా రోజులుగా మద్యానికి బానిస కావడం వల్ల కుటుంబసభ్యులు మద్యం వదిలి వేయడానికి నాటు మందు వేయించడం జరిగిందని, అయినప్పటికీ మద్యం సేవించడం మానుకోక పోవడంతో తోపాటు, మతిస్థిమితం లేని వ్యక్తిగా ప్రవర్తిస్తూ జీవితం మీద విరక్తి కలిగి మద్యం మత్తులోనే గుడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు.కాగా రైలు కిందపడి మృతి చెందిన కోసిగయ్య మృతదేహం తలమొండెం నుండి తెగి పడడంతో చూపరులకు ఒళ్ళు గగుర్పాటు పొడిచే విదంగా ఉంది. గతంలో కూడా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మృతుడు బలకుంది కోసిగయ్య యాక్టివ్ కార్యకర్తగా ఉండేవాడిని తెలిసింది.ఈ మేరకు రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు.అలాగే వైసీపీ మండల ఇంచార్జ్ మురళి రెడ్డి స్థానిక వైసీపీ నాయకులు కోసిగయ్య మృతి పట్ల వారి సంతాపం తెలియ జేశారు.మృతుడికి భార్య నలుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింది.

## షరాబు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి

**జగ్గయ్యపేట** జగ్గయ్యపేట పట్టణంలోని షరాబు వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక చవితి నవరాత్రి సందర్భంగా సిద్ది బుద్ధి సమేత విగ్నేశ్వరస్వామి వారికి పుష యాగం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు భరద్వాజ్ శర్మ ఆలయ స్థానాచార్యులు నాగకృష్ణశర్మ, ఆంజనేయ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో షరాబు వర్తక సంఘం ప్రతినిధులు శ్రీరా%శీ% సుబ్బారావు, శ్రీరాం రామకృష్ణ, కొత్తమసు మల్లికార్జున రావు కొంకీ మల్ల మల్లికార్జునరావు (మల్లు) య ర్రం శివ, రంగాపురం నరసింహారావు, కోట శివకుమార్ తదితరలు పాల్గొన్నారు.



# బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

### బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ డిమాండ్



**అమలాపురం (నవభూమి)** అమలాపురం పట్టణం రావుల చెరువులో బాణాసంచా పేలుడు సంభవించి గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పాలమూరి మోహన్ బాబు తదితరులు పరామర్శించారు ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అనధికార బాణాసంచా తయారీ కేంద్రాలపై అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అందువల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసి బాణాసంచా తయారీ ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఫైర్ అండ్ సేఫ్టీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఇలాంటి ప్రమాదాలను అరికట్టే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బాధితులను పరామర్శించిన వారిలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పెండెం శ్రీనివాసరావు ముత్తాబత్తుల శ్రీనివాసరావు కొండేపూడి రవి మచ్చ నాగయ్య బూసి ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగ పవళింపు సేవ



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16(నవభూమి):** పట్టణంలోని బంగారు కోట్ల సెంటర్లో ఉన్న శ్రీ స్వయంభు విగ్నేశ్వర స్వామి వారి కల్యాణో త్సవం సందర్భంగా ఆదివారం రాత్రి పవళింపు సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామివార్ల కు ప్రత్యేకంగా అలంక రించిన ఉయ్యాలలో పవళింపు సేవలో వేద పండితులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ నిర్వహించారు. షరాబు వర్తకులు, భక్తులు ప్రజలు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు,.

# నేడు నులిపురుగుల మాత్రలు పంపిణీ..డాక్టర్ చిట్టిబాబు



**మేదరమెట్ల, సెప్టెంబరు 16 ( నవ భూమి)** మేదరమెట్ల లోని ప్రాథమిక వైద్యశాల పరిధిలో మంగళవారం అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా అన్ని అంగన్వాడి సెంటర్లు, పాఠశాలల్లో నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయునట్లు మండల వైద్యాధికారి డాక్టర్ చిట్టిబాబు తెలియజేశారు. ఒకటో సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నులి పురుగుల వలన రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల తగ్గటం వంటి వ్యాధులు వస్తాయని డాక్టర్ చిట్టిబాబు తెలియజేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి ఘననివాళులు

### సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్



**కొండపల్లి , సెప్టెంబర్ 16(నవభూమి):** కార్మిక కర్షక ప్రజా ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించిన సిఐటియు కొండపల్లి ఐడిఏ ఆయిల్ సెక్టార్ కార్మికులు సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణగా విలువలతో కూడిన రాజకీయాలు చేశారని దేశ భవిష్యత్తు గురించి ఓహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కార్మిక హక్కులకై పార్లమెంట్లో పాలక పార్టీలను నిలదిసిన ఏచూరిని కార్మికులు మర్చిపోరు అన్నారు అలాంటి మార్క్సిస్టు మహోన్నతులు మృతి కార్మిక ఉద్యమాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని వెల్తి అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్ సుందర్ రావు పి రాజశేఖర్ బాబు తదితర వర్కర్లు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ జన్మదిన వేడుకలు

**తిరువూరు** ముఖ్య అతిథిగా తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మరియు వారి కుటుంబ సభ్యులు. హాజరుకావడం తో,ఇద్దరు ఉన్నత స్థాయి విద్యావంతులు అవ్వడంతో కుమార్ కోచింగ్ సెంటర్ ప్రాంగణం సందడిగా మారింది.చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో పార్టీ ఏంటి పుష్పా అంటూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నవ్వులు పూయించారు.ప్రేమ, ఆప్యాయతలకు మారు పేరుగా కొలికపూడి శ్రీనివాసరావు మరియు అప్పికట్ల కుమార్ సరదాగా గడిపారు.విద్యతోనే ఉపాధి, తద్వారా కుటుంబ సభ్యుల జీవితాలు, సమాజం మెరుగవుతుందని నాటి ఉద్యోగులను సోమవారం సమక్షంలో శాలువాతో సన్మానించి పెద్ద మనస్సు చాటుకున్న కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ తిరువూరు నియోజకవర్గ స్థాయిలో తనపట్ల ఇంతటి అభిమానం చూపిన ప్రతి ఒక్కరికీ అప్పికట్ల కుమార్ ధన్య వాదములు తెలిపారు.









# జగద్గురు ఖాదర్ లింగ దర్గాలో ఆసారే ముబారక్ వేడుకలు

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు







**కౌతాళం, సెప్టెంబర్16(నవభూమి న్యూస్):** మండలకేంద్రమైన కౌతాళంలోని జగద్గురు ఖాదర్ లింగ దర్గాలో సోమవారం సాయంత్రం భక్తులతో కిక్కిరిసింది. మీలాద్ ఉన్-నబి పండగ సందర్భంగా దర్గా లో మహమ్మద్ ప్రవక్త (గుర్తులు) ప్రవక్త శిరోజాలను ప్రదర్శనకు ఉంచారు. దర్గా ధర్మకర్త సయ్యద్ మొన్న సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం దర్గాలో అన్నదాన కార్యక్రమం చేశారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి గుర్తులను తిలకించారు. ప్రేమ, సహనం, శాంతి, సామ్రాస్యాలను బోధించిన మహనీయులు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. భక్తులతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

# కుంబలనూరు క్యాంప్‌లో భారీఎత్తున విరాళాల సేకరణ

### సాయం అందించిన ప్రతిక్కరికీ ధన్యవాదాలు తెలియజేసిన టీడిపి నాయకులు

**కౌతాళం, సెప్టెంబర్16(నవభూమి న్యూస్):** విజయవాడలో ప్రకృతి విపత్తుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి తమవంతుగా సాయం చేయాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వి .నాగేశ్వరరావు , ఆర్. వెంకన్న బాబు , సిహెచ్ ఆదినారాయణ ముందుకొచ్చారు. వారి ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ. 95 వేలను సోమవారం కౌతాళం మండలం, తెలుగుదేశం మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య వారి స్వగృహంలో నగదును సిఎం రిలీఫ్ ఫండ్ కు చేర్చాలని అందించారు. ఈ సందర్భంగా వి. నాగేశ్వరావు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి.. సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, కుంబలనూరు క్యాంప్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వి .పట్టాభి , ఆదినారాయణ గారు, పుల్లారావు , సత్యనారాయణ , మల్లేష్, సిద్దేశ్, సత్య సాయి తదితరులు పాల్గొన్నారు.



## గణపతికి 101 దీపాలతో పూజలు





**ఎటపాక నవభూమి న్యూస్ :-** ఎటపాక మండలం గొందిరాజుపేట గ్రామంలో యంగ్ టైగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులు ఘనంగా 101 దీపాలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి, ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు పండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి, 101 దీపాలతో ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు మహిళా మణులు ,భక్తులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు ఐటి రెవల్యూషన్.. ఇప్పుడు ఎనర్జీ రెవల్యూషన్

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్

**అద్దంకి,సెప్టెంబరు 16 (నవభూమి)** గుజరాత్ లోని గాంధీ నగర్ లో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్, ఎక్స్ పో సదస్సులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ హైడ్రోజన్ రంగంపై ఫోకస్ తో పాటు ఎనర్జీ రంగంలో ఉపాధి కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.



## తుంగభద్ర నదిపై వరద
# కాలువను నిర్మించాలి

◆ రైతు సంఘం నాయకుల డిమాండ్

**కౌతాళం, సెప్టెంబర్16(నవభూమి న్యూస్):** తుంగభద్ర నదిపై వరద కాలువ లేదా రైట్ కెనాల్ నిర్మించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన తెలుగుదేశం పార్టీ మండల ముఖ్య నాయకులు చూడి ఉలిగయ్యని కలిసి మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.మల్లయ్య మాట్లాడుతూ కౌతాళం మండలం చాలా వెనుకబడిన ప్రాంతమనీ, ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పులు తీర్చడానికి ఇతర ప్రాంతాలకు బతుకు తెరువు కోసం వలసలు పోతున్నారన్నారు. తుంగభద్ర నదిపై వరద కాలువ లేదా రైట్ కెనాల్ నిర్మించాలన్నారు. కౌతాళం మండలం లో ఎల్ ఎల్ సి కెనాల్ , తుంగభద్ర నది ప్రవహిస్తున్న రైతులకు ఉపయోగపరంగా లేదన్నారు. ప్రతి సంవత్సరం ఈ మండలంలో పత్తి , మిరప వేసిన రైతులు తెగులు వలన, వర్షాలు సరిగా లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక 10 ఎకరాలు ఉన్న రైతులు సైతం బెంగళూరు, బొంబాయి, గుంటూరు, తెలంగాణ ఇతర ప్రాంతాలకు బతుకు తెరువు కోసం పిల్ల ,పాపలను కట్టుకొని వలసలు పోతున్నారన్నారు. ఈ వలసల నివారణ కొరకు తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మండలం సస్యశ్యామలమవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారాయుడు చెప్పారన్నారు. గతంలో ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారని,మేమిచ్చిన మెమోరాండం చూసి సంతోషించి ఉల్లిగయ్య వెంటనే స్పందించి తుంగభద్ర నది పై వరద కాలువ, లేదా చీకలపర్వి దగ్గర తుంగభద్ర నదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తున్నారన్నారు. అక్కడ రైట్ కెనాల్ నిర్మించడానికి తాను ప్రభుత్వముతో మాట్లాడి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న రైతు సంఘం నాయకులు ఉలిగయ్య, తాయప్ప, వీరయ్య స్వామి, ఈరన్న , రంజాన్ సాబ్ , వీరేష్ , బసవరాజు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా జల్సా-ఎ
# మీలాద్ ఉన్-నబి వేడుకలు

◆ మొహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో నిలవాలి

◆ దర్గా పీఠాధిపతి మున్నాసాహెబ్

**కౌతాళం, సెప్టెంబర్16(నవభూమి న్యూస్):** కౌతాళంలో మీలాద్ ఉన్-నబి పండగ వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నురాని మస్జిద్, జామియా మస్జీద్, మస్జిద్ ఎ అల్ ఖాదరి, సుండి జగద్గురు ఖాదర్ లింగ దర్గా మరియు మదీనా మస్జిద్ బస్టాండ్ మీదుగా నాతే శరీఫ్ మరియు సలాం గీతాలు చదువుకుంటూ ర్యాలీగా బయలుదేరిన ముస్లిం సోదరులు పెద్దలు చిన్నారులు మిలాద్ ఉన్-నబి పండగ ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త మక్కా మదీనా గుర్తులు ర్యాలీలో చూపించారు..ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మదిన, అదే రాత్రి ఖురాన్ అవతరించిన రోజు కాబట్టి రబ్బీల్ మాసం ఆరంభం నుంచి 11 రోజులపాటు మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరిస్తూ రాత్రి సమయంలో ఆధ్యాత్మిక ఉపన్యాస ప్రవచనాలు చేశారు. మిలాద్ కమిటీ సభ్యులు మజీద్ ని సుందరంగా అలంకరించి,బయన్ కూడా ఏర్పాటు చేశారు.క్రీస్తు శకం 571లో సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో మహమ్మద్ ప్రవక్త జన్మించారు. అబ్దుల్లా మహమ్మద్,అమీనా దంపతుల ఏకైక సంతానం మహమ్మద్ ప్రవక్త. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి తాత సంరక్షణలో పెరిగారు ప్రవక్త. దైవ ప్రవక్తగా నియమితులయ్యారు. ప్రవక్తను ఉర్దూలో పైగంబర్ అని పిలుస్తారు.మహమ్మదీయులలో ఎంతోమంది ప్రవక్తలు వచ్చారు అందులో అంతిమ దైవ ప్రవక్త మొహమ్మద్ ఉన్నారు.మహమ్మద్ ప్రవక్త చిట్టా చివరి ప్రవక్త అని కురాన్ తెలియజేస్తుంది.ఇస్లాం అంటే శాంతి అని అర్థం మహమ్మద్ ప్రవక్తను శాంతి దూతగా పేర్కొంటారు. ప్రవక్త మార్గంలో నడవడమే ఇస్లాం, విశ్వాసంలోని సకల పాతుకుపోయిన మూడో నమ్మకలను, చీకట్లను తొలగించి వారి జీవితాలను కాంతిమయం చేసి సన్మార్గంలో నడిపించడానికి మహమ్మద్ ప్రవక్త కృషి చేశారు. ఆయన బోధనలు హదీస్ గ్రంథముగా రూపాంతరం చెందింది. మిలాద్ ఉన్-నబి రోజున మండలంలోఅన్ని గ్రామాల్లో మరియు పలు దర్గాలో మహమ్మద్ ప్రవక్త కెశాలను దర్శనార్థం ఉంచుతారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయా మసీదుల్లో ,దర్గాలో విద్యుత్ దీపాలు అలంకరించారు.ప్రవక్త మార్గమే ఇస్లాం ఆచారాలు ఏవైనా మానవత్వం మంచితనమే ప్రవక్త ముఖ్య ఆదేశం. సేవ కార్యక్రమాలు మంచి ప్రవర్తనతో భగవంతుడు తోడుంటాడని మంచి ఫలితాలు లభిస్తాయి. మహమ్మద్ ప్రవక్త సన్మార్గంలో నడవడం ప్రతి ఒక్క ముస్లిం విధి, మిలాద్ ఉన్-నబీ ప్రవక్త జన్మదిన సందర్భంగా మస్జిద్ దర్గాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఒక్కరూ ప్రవక్త చూపిన దారిలోనే ప్రయాణించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు,మత పెద్దలు , మీలాద్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పండుగ ప్రశాంతంగా జరుపుకున్నారు.


